

అద్భుతమైన శక్తిగల వ్యక్తి తమ ఆలోచనల నుంచి పుట్టుకొస్తారు.

- న్యాపతి సుబ్బారావు

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.

సంపుటి : 01 | సంచిక : 29 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 24-01-2021 ) | పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## వెంగయ్యనాయుడు కుటుంబాన్ని పరామర్శించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు

**- శ్రీ వెంగయ్య బిడ్డలను చదివించే బాధ్యత తీసుకుంటాం - పార్టీ తరఫున శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూ.8.5 లక్షల ప్రకటన**

**ప్రజాగ్రహం అంటే ఏమిటో వైసీపీకి చూపిస్తాం, జనసైనికులకు అండగా ఉంటాం...**



న్యూస్ ( జనస్వరం ) : దాష్టీకాలు పెరిగితే తిరుగుబాటు వస్తుంది.... వైసీపీ నాయకుల దాష్టీకాలు పెచ్చు మీరాయి... ప్రజల ధర్మాగ్రహానికి గురికాక తప్పదని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు హెచ్చరించారు. నియంతృత్వ ధోరణితో రెచ్చి పోతున్న మీకు ప్రజాస్వామ్యం, ప్రజాగ్రహం అంటే ఎలా ఉంటుందో రుచి చూపిస్తామని అన్నారు. అధికార పార్టీ నాయకుల వేధింపులు తాళలేక ఇటీవల బలవన్మరణం చెందిన గిద్దలూరు నియోజకవర్గ సింగరపల్లికి చెందిన శ్రీ వెంగయ్య నాయుడు కుటుంబాన్ని శనివారం ఉదయం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరామర్శించారు. శ్రీ వెంగయ్య చిత్రపటం ముందు జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ " ఏ మనిషైనా నిండు నూరేళ్లు చల్లగా బతకాలని కోరుకుంటాం. అలాంటింది శ్రీ వెంగయ్య పట్టుమని మూడు పదులు నిండకుండానే ప్రాణాలు కోల్పోయాడు. ఏం తప్పు చేశాడు? ఏ నేరం చేశాడు? పదిమంది తిరిగే రహదారి బాగోలేదని అడిగినందుకే చంపేశారు. ఇష్టమొచ్చినట్లు తిట్టే వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు ఒక్కసారి శ్రీ వెంగయ్య కుటుంబాన్ని చూడండి. రోడ్డు బాగోలేదని ప్రశ్నించిన ఈ పసిబిడ్డల తండ్రిని చంపేశారు. ప్రజాప్రతినిధుల కుటుంబాలు, వారి బిడ్డలు బాగుండాలి కానీ. ప్రశ్నించే వారి కుటుంబాలను మాత్రం ఛిద్రం చేసేస్తారు.

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారు... మీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు చేసిన పని ఒక్కసారి చూడండి. ఇద్దరు పసిబిడ్డలకు తండ్రి లేకుండా చేశారు. మీ ప్రభుత్వానికి 151 మంది ఎమ్మెల్యేలను ఇస్తే... మీరు పసిబిడ్డలకు తండ్రి లేకుండా చేశారు. మీ ఎమ్మెల్యే చేసిన పనికి మీరు బాధ్యత వహిస్తారా? ఆయన్ను సస్పెండ్ చేయగలరా? కనీసం ఆయన్ను మందలించగలరా? ఇలాంటి దాష్టీకాలను మీ పేపర్, ఛానల్స్ లో ప్రసారం చేయరు. మీకు వ్యతిరేకంగా రాస్తున్న జర్నలిస్టులను కూడా బతకనీయడం లేదు. మీరు అనుకున్నవారే జర్నలిస్టులా? మిగతా వారు ఏం మాట్లాడకూడదా? మీరు చేసిన దాష్టీకాలు మీరు మర్చిపోవచ్చు. మేము మాత్రం గుర్తుపెట్టుకుంటాం. మా దగ్గర వేల కోట్లు, ప్రైవేటు సైన్యం, కిరాయి మూకలు లేకపోవచ్చు.. కానీ న్యాయం జరిగే వరకు పోరాటం మాత్రం ఆగదు. జనసైనికుడు శ్రీ వెంగయ్య కుటుంబం సాక్షిగా చెబుతున్నాను... అన్నా రాంబాబూ..! నీ పతనం ప్రారంభమయ్యింది. నిన్ను అథ:పాతాళానికి తొక్కకపోతే అడగండి. శ్రీ వెంగయ్య కుటుంబంతో కలసి ఎస్పీ గారిని కలుస్తాం. న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరతాం. ఈ రోజు వైసీపీ నాయకులు అధికారం అడ్డుపెట్టుకొని మీరు తప్పించుకోవచ్చు. భవిష్యత్తులో మా ప్రభుత్వం వచ్చాక మిమ్మల్ని మాత్రం వదిలిపెట్టేది లేదు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం కోసం ఒక గొంతు ఎత్తితే దానిని తొక్కేశారు. అది కోటి గొంతుకులై తిరిగొస్తుంది గుర్తుపెట్టుకోండి. పోయిన ప్రాణాన్ని తిరిగి తీసుకురాలేము కానీ... ఆ కుటుంబానికి కడ వరకు అండగా ఉంటానని హామీ'' ఇస్తున్నాని శ్రీ పవన్ కళ్యాణ్ గారు భరోసా ఇచ్చారు. ( మిగతా 3 లో )

## విశాఖ జనసేన పార్టీ ఆఫీసులో పెందుర్తి జనసైనికుల ఆత్మీయ సమావేశం




విశాఖపట్నం ( జనస్వరం ) : పెందుర్తి నియోజకవర్గం విశాఖపట్నం జిల్లా, జనరల్ సెక్రెటరీ శ్రీ తమ్మి రెడ్డి శివ శంకర్ గారి ఆధ్వర్యంలో జరిగిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరిచే విధంగా జనసేన జెండా పట్టుకుని పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పని చేస్తున్న కియా సభ్యులను గుర్తించి వారికి ఆపదలో హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం 50 వేలు, అనుకోకుండా కాలం చెల్లితే వారి కుటుంబానికి భరోసాగా 5 లక్షల రూపాయలు ఇచ్చేవిధంగా ఇన్సూరెన్స్ పాలసీ ఇవ్వడం జరుగుతుందని అని అన్నారు. క్రియాశీలక సభ్యులు ఎంపిక ప్రక్రియ పకడ్బందీగా జరగాలని, ఇన్సూరెన్స్ పాలసీలు కోసం వేరే పార్టీ నుంచి మన పార్టీలో జాయిన్ అయ్యే అవకాశం ఉంది కావున సభ్యులు చేర్చే విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కార్యకర్తలను మిగతా పార్టీలు వాడుకుంటాయి కానీ మన జనసేన పార్టీ కి జనసైనికులు భద్రతే ముఖ్యం అని చాలాసార్లు పవన్ కళ్యాణ్ గారు నాతో మాట్లాడారు అని ( మిగతా 4 లో )

## రాష్ట్రంలో 'వైసీపీ అట్రాసిటీ యాక్ట్' అమలు చేస్తున్నారు : జనసేన నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : ఎస్.సి,ఎస్.టి అట్రాసిటీ చట్టానికి బదులు 'వైసీపీ అట్రాసిటీ చట్టాన్ని' రాష్ట్రంలో అమలు చేస్తున్నారని, వైసీపీ ప్రభుత్వ తీరును, ఎమ్మెల్యే, మంత్రుల అక్రమాలను ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ, దాడులకు పాల్పడుతున్నారని, జనసేన నెల్లూరు జిల్లా నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ మేరకు నెల్లూరు నగర జనసేన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ప్రాణాలు పోగొట్టుకునే దుర్మార్గమైన,అమానుష పాలన రాష్ట్రంలో కొనసాగుతుందని అన్నారు.. ఒంగోలు జిల్లా గిద్దలూరు లో గుంతల మయమైన రోడ్డుకు మరమ్మతుల కోసం ఎమ్మెల్యే ను నిలదీసిన జనసేన కార్యకర్త వెంగయ్య నాయుడు అనుమానాస్పద స్థితిలో చనిపోవడం ఎంతో బాధను కలిగించిందని, రాష్ట్రంలో అరాచకమైన రౌడీ పాలనకు ఈ ఘటన నిదర్శనం అని ఆయన అన్నారు. ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని ఆయన కోరారు. నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే సరా సారి జిల్లా ఎస్పీ కే బహిరంగంగా వార్నింగ్ ఇస్తుంటే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఏటీఎంల దగ్గర వాచ్ మెన్ లకు ఇచ్చే విలువ కూడా పోలీసులకు ఇవ్వట్లేదని ఆయన అన్నారు.

## మాజీ సైనిక ఉద్యోగుల సంఘానికి పెందుర్తి జనసేన నాయకులు శ్రీ వబ్బిన జనార్దన్ శ్రీకాంత్ గారు రూ. 50,000 ఆర్ధికసాయం



పెందుర్తి ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా, పెందుర్తి నియోజకవర్గం, నరవ గ్రామంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో మాజీ సైనిక ఉద్యోగుల సంఘానికి కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ వబ్బిన జనార్దన్ శ్రీకాంత్ గారు తన వంతు బాధ్యతగా 50,000/-రూపాయలను త్రివిధ దళాల అధికారులు గౌరవనీయులు చంద్రశేఖర్ గారు, భాష గారు చేతుల మీదుగా సంఘం పెద్దలు అయినటువంటి గల్లా దేవుడు గారు, వరహాలరాజు గారు, లింగం వాసు, మిద్ధి గణేష్ లకు అందజేయడం జరిగింది. శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ఈ యొక్క సంక్షేమ సంఘానికి నా కుటుంబానికి సంబంధం ఉందని ఈ యొక్క సంఘం రూపుదాల్చి ఉన్న సందర్భంలో మా నాన్నగారు అయినటువంటి EX ARMY లేటు ధర్మరాజు గారు కీలకపాత్ర పోషించారని స్మరించుకుంటూ, సుమారు 150 కుటుంబాల వరకు దేశానికి సేవ చేయడంలో మన నరవ గ్రామానికి అదృష్టం దక్కిందని, ఒక ఒక సైనిక ఉద్యోగి కొడుకు అని చెప్పుకోవడంలో నాకు చాలా గర్వంగా ఉంటుందని అన్నారు. అటువంటి సైనిక కుటుంబాల సమస్యల కోసం ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించడం మంచి కార్యక్రమం అని చెప్తూ జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు కూడా కేంద్రీయ సైనిక్ బోర్డు సంక్షేమ నిధికి కోటి రూపాయలు అందజేయడం జరిగిందని గుర్తు చేసారు.

## సంపాదకీయం

# దేశ పౌరులు - బాధ్యతలు

దేశానికి వెన్నుముక రైతు అయితే , దేశానికి గుండె దేశ పౌరులని తెలుసుకోవాలి. దేశం అభివృద్ధి చెందటమంటే పౌరులు వారి బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే. దేశపౌరులంటే ఓటు హక్కు వున్న ప్రతి ఒక్కరు. పన్నులు కట్టడం, ఓటు వెయ్యడం మాత్రం చేస్తే బాధ్యతగా వున్నట్టు కాదు. ఒక్కరోజు జేబు పైన జండా పెట్టుకుంటేనో, తల ఎత్తి జండా వందనం చేస్తేనో,దేశభక్తిగీతం వస్తేనిలబడితేనో, దేశం మీద ప్రేమ, భక్తి, గౌరవం వున్నట్టు కాదు. ప్రతి ఒక్కరు భాధ్యత తీసుకోవాలి. బాధ్యతగా వుండాలి. అప్పుడు అభివృద్ధి ఎందుకు జరగదో చూద్దాం.

### మొదటిగా ఇంటి బాధ్యత :

ఇల్లు, బావుంటేనే ఊరు బాగుంటుంది. ఊరు, జిల్లా, రాష్ట్రాలు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. అంటే బాధ్యత ఇంటి నుంచే మొదలవ్వాలి, ఇంట గెలిచి రచ్చ గెలవాలి. చదువు శ్రద్ధతో చదువుకోవాలి. సొంతకాళ్ళ మీద నిలబడాలి, మీ ఇంటికి మీరు అండగా వుండాలి. సంస్కరం, గౌరవం, దయ ఇంటి వాతావరణంలో వుండేలాగ చూడాలి, మీరు వుండాలి. మీఇంటిని, ఇంటి సభ్యులలో ఆత్మీయత, అనురాగం, సాటివారికి ఆదర్శంగా నిలవాలి. అందరూ ఒక్కటే. ఏ కులమైనా, మతమైనా అనే ఆలోచన ఇంటిలోనుంచే, చిన్నవయసు నుంచి తెలిసేలాగ చెయ్యాలి. ఇంటి ఆనందం, మీ ఆనందం, మీ బాధ్యతగా తీసుకుంటే , దేశానికి మేలు చేసినట్టే.

" ఒక సత్కార్యాన్నో, ఘనకార్యన్నో, నువ్వు చెయ్యాలనుకుంటే దానికి ఎలాంటి ఫలం కలుగుతుందో అనే చింత నీకు వుందకూడదు."
- స్వామి వివేకానంద

### దేహ బాధ్యత - దేహ బలం :

ఆరోగ్యం లేని జీవితం వ్యర్ధం. సాటివారికి సాయం చెయ్యాలనే కాంక్ష ఆరోగ్యమైన శరీరం వున్నవారు చెయ్యగలరు. సహజ వనరులను, ప్రకృతి పచ్చదనంలో జీవించటానికి ప్రయత్నాలు చెయ్యాలి. పోషకాలతో కూడిన ఆహారం, శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం, రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఆరోగ్యాన్ని బాధ్యతగా చూసుకుంటే, పనిలోని శ్రమకు అలసట వుండదు . చురుకగా ఆలోచనలు చేస్తారు. మీరు ఆరోగ్యం వుంటే, ఇతరులకు ఆరోగ్యం ముఖ్యమైనది అని అందరికీ చెప్పగలుగుతారు. సంపద ఎంత సంపాదించినా, ఆరోగ్యమే మహాభాగ్యం. ఒకరికి సాయం చేస్తే వచ్చే తృప్తి నుంచి వచ్చేది ఆరోగ్యమే. మన ఆరోగ్య బాధ్యత మనం తీసుకుంటూ, ఇతరులకు ఆరోగ్యంగా వుండటానికి పౌష్టికాహారం, వాటిలో పోషకాలు, వాటివల్ల లాభాలు, శారీరక వ్యాయమాల వల్ల కలిగే ప్రయోజనాలు తెలుపుతూ, ఆరోగ్యం ప్రధమ భాధ్యత అని తెలుకునేలాగా చెయ్యాలి. మద్యపానం, ధూమపానం, మాదకద్రవ్యాలకు దూరంగా వుండాలి. ఆరోగ్యాన్ని నాశనం చేసే దురలవాట్లకు చేరువు కాకుండా మనల్ని మనమే నియంత్రించుకోవాలి. మన ఆరోగ్యంగా, ఉంటేనే సమాజంలో జరిగే తప్పొప్పులని ఎదురించ వచ్చు. సమస్యలకు పరిష్కారం చూడవచ్చు.

" బుద్ధిని ఉన్నత విషయాలతో అద్వితీయమైన ఆదర్శాలతో నింపుకొండి. రేయింబవళ్ళు వాటినే స్మరించండి. అప్పుడే అద్భుతాలు, అవకాశాలు సాధించగలరు."

### మనోబలం :

దేహబలంతో మనోబలం తోడైతే ఆదర్శాలను అశయాలను అవలీలగా సాధించగలరు. పూర్వం దేశరక్షణ కోసం ఆయుధం చేత పట్టారు. నేటి కాలంలో మనో ధైర్యమే



పదునైన ఆయుధం. మనోబలమే అసలైన బలం. పోరాటం చెయ్యటమంటే కత్తులతో చేసే కాలం కాదు. కానీ, ఇప్పుడు పోరాటం అంతా అంతరంగంతో చెయ్యాలి. సమస్య మీద గళం ఎత్తాలంటే ఎన్నో కత్తుల్లాంటి మాటలు గుచ్చుకుంటాయి. వాటిని తట్టుకునే శక్తిని, మనోధైర్యాన్ని సమకూర్చుకోవాలి. సమస్యకు పరిష్కారం దొరికే వరకు, పట్టుదలతో, సంకల్పం నెరవేరాలంటే మనోబలంతోనే సాధ్యం. విషయ పరిజ్ఞానం పెంచుకుని, మనోనిబ్బరంతో ఎదుటవారి వాక్దాటికి నిలబడి సమాధానం చెప్పేలాగ వుండాలి. వీలైనన్ని పుస్తకాలు చదవాలి. ప్రేరణ కలిగించే పలు కార్యక్రమాలు వీక్షించాలి. సమస్యలకు పరిష్కారం తెలిపే అంశాలను తెలుసుకొవాలి.మనోధైర్యాన్ని కొందరికైనా నింపే ప్రయత్నం చెయ్యాలి. మనసును చూపేది మాటతీరు అంటారు. అందరిలో వున్నప్పుడు ఖచ్చితంగా మాటలతో మర్యాద పలకాలి. మనోధైర్యంతో స్పందించే వారే దేశ అభివృద్ధికి సమిధలవుతారు. స్పందన ఎప్పుడూ సమస్య మీదనే చెయ్యాలి. మనోబలంతో చేసే పనులు మహత్తరమైనవి.

" మనస్సు ఎంత స్వచ్ఛంగా వుంటే, దానిని నిగ్రహించాలంటే పవిత్ర తప్పనిసరి. సంపూర్ణ మనో నిగ్రహానికి ఖచ్చితమైన నైతిక వర్తనమే సర్వస్వం."

### సమాజంలో పాత్ర :

ఇల్లు, శరీరం, మనసు బాగుంటే సమజానికి మనం ఇబ్బంది అవ్వము. కానీ, సమాజ పురోగతికి మన బాధ్యతగా ఏమి తీసుకోలేదని గుర్తించాలి. పక్కన నివసించే వారితో, సఖ్యతగా మెలగాలి. రోడ్లు, నీరు, కరెంటు, పచ్చదనం అందరితో కలిసి, అందరిని కలుపుకొని, సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాలి. సమస్యను గుర్తించడం, విధిగా ఒకటి, రెండు సార్లు ప్రయత్నించి వదిలెయ్యటం కాదు. సమస్యలు పరిష్కారం కాకపోవడానికి కారణం అదే. సమస్యను పట్టుదలతో, సహనంతో పరిష్కరించాలి. మన సమస్య కోసం మనం బాధ్యత తీసుకోకపోతే వేర్వేరు బాధ్యులు కారు. మనమే బాధితులం అవుతాం. పనిచేసే చోట జీతాల ఆరాటం కోసం మాత్రమే కాదు, హక్కుల కోసం కూడా పోరాడాలి. సంస్థల తప్పులు, లోపాలు, మోసాలు, గుర్తించాలి. ప్రశ్నించాలి...

న్యాయపరమైన చర్యలు అందరితో కలిసి ఫిర్యాదులు చెయ్యాలి. నిత్యావసర వస్తువుల వస్తువుల నాణ్యతను, నిత్యం పరీక్షించడం. ప్రతి విభాగంలో, ప్రతి వస్తువు యొక్క నాణ్యత, నైపుణ్యాల లోపల మీద ప్రశ్నలు సంధించాలి. సమాజానికి సంబంధించిన పని మీతో మొదలైనా, మీరు ఒక్కరే చెయ్యాలి అనుకోకూడదు. సమాజంలో మీరు ఒంటరి కాదు. సమాజం మీ ఒక్కరిది కాదు. అందరినీ కలుపుకుంటూ అందరితో కలిసి ప్రశ్నించడం అయినా, పోరాటం అయినా చేయాలి.

ఇంటి తరవాత ఇంటి చుట్టు ప్రక్కల సమస్యలు తెలుసుకోవాలి. అన్ని చెయ్యాలి అనే అవేశం కాకుండా, ఆలోచనతో ఒక్కో సమస్య తీసుకొవాలి. పెద్దవారి సలహాలు, సూచనలను తీసుకుని అధికారులను సంప్రదించి, సాను కులంగా సమస్యను తెలియజేయాలి. సఖ్యతతో కూడిన పనులు సకాలంలో చెయ్యగలరు. కొందరి యువకులను, ఉత్సాహవంతులను సంప్రదించడం, వారితో కలిసి పనులు చెయ్యాలి. ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. సాటి వారిని పాటించేలాగా సానుకూలంగా చెప్పాలి. బయట కనిపించే సమస్యలకు స్పందించడం, అయా సంస్థలకు ఫిర్యాదులు చెయ్యగలగాలి. సహచరులకు, స్నేహితులకు భాధ్యతను గుర్తుచేస్తు వుండాలి. సమాజంలో నేరుగా ముడిపడిన సమస్యలకు అందరిని కలుపు కుంటూ, కలిసి స్పందించడం చాలా ముఖ్యం. ప్రకృతి వనరులను కాపాడే ప్రయత్నాలు, వాటిపైన విశ్లేషణలు ఆవశ్యకత అవసరం. ప్రకృతిని కాపాడుకుంటే, జీవనాన్ని కాపాడినట్టే.

### సామాజిక మాధ్యమాలలో భాధ్యత :

నేడు సామాజిక మాధ్యమం చాలా కీలకపాత్ర పోషిస్తుంది. ఇక్కడ ఎంత దుష్ప్రచారం జరుగుతుందో, అంతకన్నా ఎక్కువ మంచి విషయాలు తెలుస్తున్నాయి. సమస్యలు, ఎక్కువ విషయాలు ఇక్కడ త్వరగా తెలుసుకోవచ్చు. తీర్చే పరిష్కారాలు పొందవచ్చు. ఈ మాధ్యమం ఎంత మంచిగా ఉపయోగిస్తే, అంతా మంచి ఫలితాలు చూడగలరు. ఇక్కడ స్పందించే విధానం, విషయ జ్ఞానం వల్ల మీ మాటకు విలువ పెరుగుతుంది. ప్రత్యర్ధి వ్యంగ్య వ్యాఖ్యానానికి సహనంతో కూడిన బాధ్యతాయుతమైన బాష వాడగలిగితే చాలు. అదే మీ మాటకు, వ్యక్తిత్వానికి విలువ. భాధ్యత గల పౌరుడి స్పందన. సమయాలకు పరిష్కారాలు, పరిష్కార మార్గాలు ఇక్కడ అడిగి తెలుసుకోవచ్చు. సహాయం, సానుభూతి ఇక్కడ మెండు. మాధ్యమం ఉపయోగించుకుంటూ, బయట జరిగే అన్యాయాల మీద, నాణ్యతా ప్రమాణాల మీద, హక్కుల ఉల్లంఘన మీద స్పందించటం వల్ల ఎక్కువ మందికి తక్కువ సమయంలో తెలియచేయవచ్చు. సమస్య తీవ్రత తెలియజేయవచ్చు. దుర్భాషాలకు, దూషణలకు దూరంగా వుంటూ, విషయజ్ఞానం పెంచుకోవాలి. పంచుకోవాలి. సలహాలు, సూచనలు స్వాగతించాలి. మనోబలంతో సమస్యలపై ప్రశ్నలను సంధించాలి. ఇక్కడ సన్నిహితులు, ఒకే ఊరి వారైతే, వారాంతాలు, మాసానికి ఒక్కసారి కలుసుకుని సమస్యలపై చర్చ, పరిష్కార మార్గాలు చేస్తుంటే ఎన్నో అభివృద్ధి పనులు చెయ్యగలరు.

దేశాభివృద్ధి, దేశపౌరుల ఆలోచనలు, ఆశయాలు, ఆదర్శాలతో ముడిపడి వున్నాయి. దేశ సంక్షేమం కోరుకోవడం, ఆవేదన చెందటం, అన్యాయల మీద వ్యతిరేకత చూపడం మాత్రమే కాదు. పౌరుడిగా బాధ్యతలను నిర్వహించాలి.ఇంటిని భాధ్యతగా తీసుకుంటే ఇల్లు చక్కబడుతుంది. ప్రాంతాన్ని తీసుకుంటే ప్రాంతం బాగుపడుతుంది. ప్రాంతాలు, జిల్లాలు, రాష్ట్రాల సమూహమే దేశమంటే. ఇంటి భాధ్యత ఒక్క ఇంటికి ఆనందం. దేశం బాధ్యత ఎన్నో ఇళ్ళకు అవసరం. దేశ బాధ్యత తీసుకున్న వారికి తృప్తి. అభివృద్ధిలో ఎవరివంతు వారు కృషి చెయ్యాలి. దేశం అందరిదీ. బాధ్యత అందరికీ. దేశ భవిష్యత్తు మన అందరి చేతుల్లో, మనచేతిలో, నీ చేతిలో ఉంది. నీ బాధ్యత నువ్వు తీసుకో...

### చట్టాల పై బాధ్యత :

దేశంలో చాలా సమస్యలు పరిష్కారం కాకపోవడానికి, మన చట్టాలు అమలు చెయ్యటం లో జాప్యం, చట్టాల పై అవగాహన లోపం. చట్టాలు మీద అవగాహన చదువుకున్నవారు తెచ్చుకోవాలి. చట్టాలు ప్రాముఖ్యత సాధారణ ప్రజలకు తెలియజెయ్యాలి. చట్టాలను సక్రమంగా అమలు చేసే ప్రయత్నం అందరితో కలిసి చెయ్యాలి. నేటి వ్యవస్థకు చట్టం వల్లే ఎంతో న్యాయం జరుగుతుంది. చట్టాలను సరైన విధంగా అమలు చెయ్యటంలోనే మన వ్యవస్థలో మార్పు చూడవచ్చు. మార్పు కోరుకునే ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించాలి, న్యాయంగా జీవించాలి.

నిన్నుగన్న అమ్మ ఋణం, అమ్మని గన్న
భరతమాత ఋణం తీర్చుకో ఓ దేశపౌరుడా...

" లక్ష్యం పై ఉన్నంత శ్రద్ధాశక్తుల్ని లక్ష్యసాధనలో సైతం చూపించాలి. విజయ రహస్యమంతా ఇదే."

By
బడేటి. రాధిక
ట్విట్టర్ ఐడి : @BTelugammayi



గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## వెంగయ్య నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన పవన్ కళ్యాణ్ గారు

( మొదటి పేజీ తరువాయి )

ఆశయ సాధన కోసం, సమాజంలో మార్పు కోసం, జవాబుదారీతనం కోసం నిలబడి ప్రాణాలొడ్డిన జనసైనికుడు శ్రీ బండ్ల వెంగయ్య నాయుడు కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుంది అని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పారు. ఆయన మాట్లాడుతూ "గ్రామ అభివృద్ధి కోసం చేసిన ప్రయత్నం విషాదాంతం కావడం బాధాకరం. ప్రతి ఒక్కరూ తలదించుకోవాల్సిన పరిస్థితి ఇది. ఈ మొండి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడేలా, ప్రశ్నించడం ప్రజాస్వామ్యంలో హక్కు అనే విషయం బోధపడేలా మనం కలిసికట్టుగా పని చేద్దాం. పార్టీకి అండగా ఉందాం. మనకు మంచి నాయకత్వం ఉంది. శ్రీ వెంగయ్య కుటుంబాన్ని ఆదుకోవడానికి మీరంతా పెద్ద మనసుతో ముందుకు రావాలి. పార్టీ తరపున శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూ.8.5 లక్షలను ప్రకటించారు. పిల్లల చదువు బాధ్యతను పూర్తిగా తీసుకుంటానని వెల్లడించారు. ఇంత గొప్ప నాయకుడున్న మనము పార్టీ అభివృద్ధికి కంకణం కట్టుకోవాలి. పట్టుదలతో పని చేయాలి" అన్నారు. సమావేశం ప్రారంభం కాగానే శ్రీ వెంగయ్య నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలంటూ కొద్దిసేపు మౌనం పాటించారు. శ్రీ వెంగయ్య నాయుడు భార్య శ్రీమతి కేశవ నారాయణమ్మకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## గాజువాక నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వాల గురించి జనసైనికులకు అవగాహన కల్పించిన నాయకులు



పెందుర్తి ( జనస్వరం ) : 88 వ వార్డు గాజువాక నియోజకవర్గం సీనియర్ నాయకులు తనుగుద్ది రామారావు గారి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల ఎంపిక ప్రక్రియలో క్రియాశీలక ఐడీ తీసుకునే వ్యక్తి నిర్ణయించే ప్రక్రియలో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ అభ్యర్థి వబ్బిన జనార్ధన శ్రీకాంత్ గారు మాట్లాడుతూ మనమందరము ఏకతాటిపై క్రియాశీలక ఐడి స్వీకరించిన వ్యక్తి కి సహకరించి ఎక్కువమంది క్రియాశీలక సభ్యులు గుర్తించడం ఒక పండగ వాతావరణంలో జరగాలని, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు ఆలోచనలు కార్యకర్తలకి భరోసా ఇచ్చే విధంగా ఉంటాయనడానికి నిదర్శనం ఈ క్రియాశీలక సభ్యుల ఎంపిక ప్రక్రియ అని, క్రియాశీల సభ్యులకు అనుకోకుండా యాక్సిడెంట్ కు గురై అయితే హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం 50 వేలు, కార్యకర్తను కోల్పోతే కుటుంబానికి భరోసా ఇచ్చే విధంగా 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ పాలసీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కార్యకర్త కోసమే ఇంత ఆలోచిస్తే రేపు ప్రజలు ఓటేసి జనసేన పార్టీ ప్రభుత్వ ఏర్పడితే ప్రజలకోసం అధ్యక్షులు ఇంకెంత ఆలోచిస్తారు అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని, ఈ క్రియాశీలక ఐడి స్వీకరించిన వ్యక్తి ఒక బాధ్యతతో అందర్నీ కలుపుకొని మన వార్డులో మిగతా వాటికన్నా ఎక్కువ క్రియాశీలక సభ్యులు గుర్తించే విధంగా ప్రయత్నం చేయాలని కోరడం జరిగింది. యాదవ్ జగ్గరాజు పేట గ్రామానికి చెందిన చందక చిన్నారావు గారికి క్రియాశీలక ఐడి ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది, ఇదే విషయాన్ని గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కోన తాతారావు గారి దృష్టికి తీసుకుని వెళ్ళి, రానున్న రోజుల్లో జనసేన నాయకత్వాన్ని బలపరిచే విధంగా సమిష్టి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గాజువాక పెద్దలు మూర్తి గారు, శ్రీకాంత్ గారు, కాపు జగ్గరాజు పేట రమేష్ గారు, యాదవ జగ్గరాజు పేట బోట్ల రాజు గారు, చలం, అశోక్, మంగళ పాలెం హనుమంతరావు గారు, సిరసపల్లి అప్పారావు గారు, మల్లేష్ గారు, దువ్వాడ మురళి, మహేష్, సురేష్, సూర్యనారాయణ, త్రినాధ్ సత్యనారాయణ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## గిద్దలూరు బండ్ల వెంగయ్య నాయుడు కు సంతాపం తెలియజేసిన రైల్వే కోడూరు జనసైనికులు



రైల్వే కోడూరు ( జనస్వరం ) : ప్రకాశం జిల్లా గిద్దలూరు జనసేన కార్యకర్త బండ్ల వెంగయ్య నాయుడు మరణానికి రైల్వే కోడూరు జనసేన పార్టీ తీవ్ర సంతాపం తెలియజేస్తున్నదని జనసేన పార్టీ నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు తెలిపారు.. ప్రజా సమస్యలపై ప్రశ్నించిన పాపానికి అవమానించి చనిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బండ్ల వెంగయ్యనాయుడు మరణానికి వైసీపీ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇది ఓ రకమైన రాజకీయ హత్య గా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలుతో మాట్లాడే విధానం వైసిపి ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెలుసుకుంటే మంచిదన్నారు. డబ్బు పెట్టి గెలిచిన వాళ్ళు ప్రజాసేవ ఇలాగే చేస్తారని ప్రజలు తెలుసుకోవాలన్నారు. మనపై మనం నమ్మకం ఉంటేనే బలమైన రాజకీయం చేయాలని జన సైనికులకు హితవుపలికారు. ఈ కార్యక్రమంలో అనంత రాయలు, ప్రసాదు, శివ , మణి తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు నియోజకవర్గం జనసేన నాయకులు శ్రీమతి ఘంటసాల వెంకటలక్ష్మి గారిపైదాడి అప్రజాస్వామికం



దెందులూరు : పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గంలోని కొమరేపల్లి గ్రామంలో వింత వ్యాధితో ప్రజలు బాధపడుతుంటే వారిని పరామర్శించేందుకు వెళ్లిన మా జనసేన పార్టీ నాయకురాలు శ్రీమతి ఘంటసాల వెంకట లక్ష్మి గారిపై వైసిపి నాయకులు దాడికి పాల్పడటం అప్రజాస్వామికం. ఇందుకు పోలీసులు అండగా ఉండటం దురదృష్టకరం. సమస్య ఉన్న చోట బాధితుల పక్షాన నిలబడి మాట్లాడటం ప్రతిపక్షంగా మా బాధ్యత. అందుకు అనుగుణంగా మా జనసేన పార్టీ ప్రతినిధిగా శ్రీమతి వెంకట లక్ష్మి గారు అక్కడకు వెళితే అధికార పార్టీ నాయకులు, పోలీసులు ఎందుకు కంగారు పడ్డారు? ప్రభుత్వ వైఫల్యాలు, పాలనాపరమైన లోపాలు కప్పి పుచ్చుకునేందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారు. బాధితులను పరామర్శించాలన్నా, ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడాలన్నా మెడలో ఉన్న జనసేన పార్టీ కండువాను తీసివేయాలని అనడం, అంగీకరించనందుకు శ్రీమతి వెంకట లక్ష్మి గారిని అనుచితంగా పక్కకు నెట్టి వేయడం, పోలీసులు అందుకు సహకరించడం అభ్యంతరకరం పోలీసులు మహిళల పట్ల సున్నితంగా వ్యవహరించాలి. ఈ విషయాన్ని కూడా విస్మరించి, బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మా పార్టీ నాయకురాలు పట్ల మొరటుగా వ్యవహరించారు. అధికారంలోకి పార్టీలు వస్తుంటాయి పోతుంటాయి. వ్యవస్థలు శాశ్వతంగా, పటిష్టంగా ఉండాలి. అంతేతప్ప అధికారంలో ఉన్న వారి కోసమే పని చేస్తాము అనే విధంగా కొందరు పోలీసులు, అధికారులు వ్యవహరిస్తున్నారు. అధికార పార్టీ వాళ్లు జనసేన కండువా పక్కన పెట్టాలని దాడికి పాల్పడ్డారు అంటే ఈ ప్రభుత్వానికి జనసేన జెండా, కండువా అంటే భయం అని అర్థం అవుతోంది. శ్రీమతి వెంకట లక్ష్మి గారిపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని, అధికార పార్టీ నేతలు దాడికి పాల్పడ్డారని సమాచారం తెలిసిన వెంటనే మా అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. పరిస్థితిపై సమీక్షించారు. పశ్చిమ గోదావరి జిల్లా పార్టీ నాయకులు శ్రీమతి వెంకట లక్ష్మి గారితో మాట్లాడి ధైర్యం చెప్పవలసిందిగా, ఈ విధమైన చర్యలకు పాల్పడటంపై జిల్లా అధికారులను కలిసి ఫిర్యాదు చేయవలసిందిగా ఆదేశించారు. శ్రీమతి వెంకట లక్ష్మి గారికి, వారి కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని నాదెండ్ల మనోహర్ గారు అన్నారు.

## ప్రమాదంలో గాయాలపాలైన జనసైనికుడు మోహన్ కు రూ. 10,000 ఆర్థిక సహాయం అందించిన మాడుగుల జనసేన నాయకులు



మాడుగుల ( జనస్వరం ) : విశాఖపట్నం మాడుగుల నియోజకవర్గం కె.కోటపాడు జనసైనికుడు మోహన్ కి యాక్సిడెంట్ అయి గాయాలపాలు అవ్వడంతో, మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ తరపునుండి 10000/- ఆర్థిక సహాయం చెయ్యడం జరిగింది. ఈ సహాయాన్ని మోహన్ కుటుంబానికి అందించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ఎవరికి ఎక్కడ కష్టం వచ్చిన జనసేన పార్టీ గుర్తుకు వస్తోంది అని తెలియజేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముర్రు ఈశ్వర్, బొయిదాపు కిరణ్, గుమ్మడి శ్రీరామ్, జి.వి మూర్తి, సేనాపతి నాగరాజు, కె.గోవిందరావు, బి.పాలవెల్లి, గుల్లిపల్లి రామునాయుడు మరియు జనసేన కార్యకర్తలు హాజరయ్యారు.

## పాతపట్నం నియోజకవర్గంలో ప్రతి పల్లెకి జనసేన కార్యక్రమం



పాతపట్నం ( జనస్వరం ) : సంక్రాంతికి సందర్భంగా అధిక సంఖ్యలో అందరూ సొంత ఊళ్లకి చేరుకునే సమయం కనుక వారందరితో మమేకం కోసం పాతపట్నం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీ గేదెల చైతన్య గారు దాదాపు మూడు రోజులు నిర్విరామముగా పలు పంచాయతీలలో జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, పంచాయతీ సమస్యలన్నీ తెలుసుకుని, జనసైనికులతో ముఖా ముఖి నిర్వహించారు. పార్టీ బలోపేతం దిశగా కృషి చేసి పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం బలపరిచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసారు. యువ నాయకులకు జనసేన సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలను వివరించారు. అలాగే రానున్న రోజుల్లో పార్టీ బలోపేతంగా దిశగా నియోజకవర్గంలోని సమస్యల మీద పోరాటం చేస్తామని అన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎవరికి ఏం సమస్య ఉన్న వచ్చి కలవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జనసేన పార్టీ ఆఫీసులో పెందుర్తి జనసైనికుల ఆత్మీయ సమావేశం

( మొదటి పేజీ తరువాయి )

మాట్లాడారు అని చెప్పడం జరిగింది. పర్యావరణ జనరల్ సెక్రటరీ శ్రీ బొలిశెట్టి సత్యనారాయణ గారు మాట్లాడుతూ పెందుర్తి నియోజవర్గంలో ప్రజలు ఎప్పుడూ నాయకులు మోసం చేయలేదని నాయకులు మాత్రమే ప్రజలను మోసం చేశారని, రాబోయే రోజుల్లో పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ బలం పుంజుకుంటుందని, మీరందరూ కలిసికట్టుగా క్రియాశీలక సభ్యత్వం పండగ వాతావరణంలో జరగాలని సూచించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థులు జనార్ధన శ్రీకాంత్, వన్నెం సతీష్ కుమార్, మధు, ఈశ్వరరావు, జడ్పిటిసి అభ్యర్థి రామారావు, ఎంపీటీసీ అభ్యర్థులు శివ, రవి, అప్పారావు, మండల నాయకులు సన్యాసినాయుడు గారు, రామ్ నాయుడు గారు, వీర మహిళ పార్వతి గారు, జనసేన పార్టీ నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చింపడం అవివేకమైన చర్య, అభద్రతాభావం : కృష్ణాపురం గ్రామ జనసైనికులు



ఎచ్చర్ల ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలో రణస్థలం మండలం కృష్ణాపురం గ్రామంలో జనసేనపార్టీ ఫ్లెక్సీలు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు చించేసారు మాది జనసేనపార్టీ సిద్ధాంతాల పరంగా ఎవరినైనా ఎదుర్కొంటాము అని జనసైనికులు అన్నారు. అధికార పార్టీ వాళ్ళు ఎన్ని ఒత్తిళ్ళు, భయభ్రాంతులకు గురి చేసినా సమస్యల పైన పోరాటం తప్పదు అని అన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛమైన పరిపాలన అందించలేక ఇలాంటి దాడులకు పాల్పడటం వారి అభద్రతాభావానికి గురి చేస్తుందని అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా తమ గొంతుకని విప్పే హక్కు ఉంది. అధికార మదంతో ఈరోజు మా గొంతులని నొక్కొయచ్చు. కాలం ఎప్పటికీ ఒకేలా ఉండదు. అధికారం ఎన్నటికీ శాశ్వతం కాదని గుర్తించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రజా సమస్యలు ఉన్నాయి. వాటి మీద దృష్టి పెట్టి వాటి పరిష్కారం కోసం ఆలోచించాలని హితవు పలికారు. రాష్ట్రంలో ఆలయాల దాడులు పెరిగాయని వాటిని ఎవరూ చేస్తున్నారో కనిపెట్టి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణాపురం పంచాయతీ యంపీటీసీ అభ్యర్థి పోట్నూరు లక్ష్మునాయుడు మరియు నడుపూరు శంకర్ గారు కలిపి దేనికి భయపడే నాయకులుము కాదు అని మీ ప్రలోభాలకు లొంగే వ్యక్తులు కాదని, ఒత్తిళ్లకు భయపడరని హెచ్చరించారు..

## గిద్దలూరు జనసైనికునికి విజయనగరం జనసైనికుల నివాళులు : త్యాడ రామకృష్ణ



విజయనగరం ( జనస్వరం ) : ప్రకాశం జిల్లా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు గారి వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న జనసైనికుడు కే.శే. వెంగయ్య నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని విజయనగరం జనసేన పార్టీ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు(బాలు) ఆధ్వర్యంలో ఈరోజు సాయంత్రం కోట జంక్షన్ వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు బాలు మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కోసం పనిచేయాల్సిన ఓ బాధ్యత కలిగిన ఓ ఎమ్మెల్యేను అభివృద్ధి కోసం ప్రశ్నించిన జనసైనికుడునుపరుషపదజాలంతోదూషించడం అప్రజాస్వామికమని, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనసైనికుడు వెంగయ్య నాయుడు ఆత్మహత్య కు కారణమైన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పై కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు లోపింటి కళ్యాణ్, ఏంటి రాజేష్,రవిరాజ్ చౌదరి, తాతపూడి రామకృష్ణ గారు, బూర్లీ వాసు, పవన్ కుమార్, యాగాటి నలమరాజు, రెయ్యి రాజు, వెంకటేశ్వరరావు, చందక బుజ్జి, పి.వి. ఎస్. మూర్తి, శ్రీనివాస్, భవాని పాల్గొన్నారు.

## శ్రీ వెంగయ్య నాయుడు ఆత్మహత్యకు కారకులైనవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



న్యూస్ ( జనస్వరం ) : తన గ్రామంలో ప్రజల కోసం రహదారులు గురించి గిద్దలూరు ఎమ్మెల్యేని అడిగిన జనసైనికుడు శ్రీ బండ్ల వెంగయ్య నాయుడు ఆత్మహత్యకు కారులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.... ఇందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టాలని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ గారికి వినతి పత్రం అందచేశారు. శనివారం మధ్యాహ్నం ఒంగోలులో జిల్లా ఎస్పీ కార్యాలయానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు - ఆత్మహత్య చేసుకున్న శ్రీ వెంగయ్య భార్య శ్రీమతి కేశవ నారాయణమ్మ, బిడ్డలు, సోదరుడితో కలసి వెళ్లారు. ప్రజల కోసం అభివృద్ధి గురించి అడిగిన యువకుడు ఆత్మహత్యకు కారకులైనవారిని తక్షణమే అరెస్ట్ చేయాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు కోరారు. జిల్లా ఎస్పీని కలిసి ఘటన పూర్వాపరాలను వివరించి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు దుర్భాషలాడటం, అధికార పార్టీ నేతల బెదిరింపుల గురించి వివరించారు. శ్రీ వెంగయ్య కుటుంబ సభ్యులు తమకు ఎదురైన ఒత్తిళ్లను, కలిగిన క్షోభను తెలిపారు. సింగరాయకొండలోని ఆలయ తోరణానికి సంబంధించిన విగ్రహాలకు అపచారం కలిగిన ఘటనపై వచ్చిన వార్తలను సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేసిన జనసైనికులను నాన్ బెయిలబుల్ కేసులుపెట్టి అరెస్ట్ చేయడం భావ్యం కాదు అని శ్రీ పవన్ కల్యాణ్ గారు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రకాశం జిల్లాలో జర్నలిస్టులపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేయడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ఈ విధమైన అరెస్టులతో కార్యకర్తల కుటుంబాలు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నాయని తెలిపారు. జిల్లా ఎస్పీని కలిసినవారిలో ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీ షేక్ రియాజ్, పి.ఏ.సి. సభ్యులు శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీ మనుక్రాంత్ రెడ్డి, ప్రకాశం జిల్లా పార్టీ నాయకులు శ్రీ బెల్లంకొండ సాయిబాబు, శ్రీఇమ్మడి కాశీనాథ్, తాడేపల్లిగూడెం ఇంచార్జ్ శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ ఉన్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం



నర్సీపట్నం ( జనస్వరం ) : నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజన్న వీర సూర్య చంద్ర అధ్యక్షతన నాలుగు మండలాల జనసేన నాయకుల సమక్షంలో ఈరోజు నర్సీపట్నం పార్టీ కార్యాలయం నందు శిక్షణా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఇది వరకే రెండు దఫాలుగా రాష్ట్రంలో కొన్ని నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం పూర్తి చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం జనసేన పార్టీకి పనిచేస్తున్న ప్రతి జన సైనికుడికి క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసి నమోదు చేసుకున్న ప్రతి జనసైనికులు కూడా ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారని అంతేకాకుండా ప్రమాదవశాత్తు అనుకోని సంఘటన జరిగితే తక్షణమే 50వేల రూపాయలు యాక్సిడెంట్స్ ఇన్సూరెన్స్ పాలసీ చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో మొదటిసారిగా కార్యకర్తల సంక్షేమం గురించి ఆలోచించిన పార్టీ అన్నారు .

## అగ్ని ప్రమాదానికి ఇల్లు దగ్ధం, నిత్యావసర సరుకులు ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు పి. జయరాం



నర్సన్నపేట ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేట బొడ్డపాడు గ్రామం రోడ్డు పైన ఉన్న వరుస 8 ఇల్లు రాత్రి సుమారుగా11:30 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగి మొత్తం కాలిపోవడం జరిగింది. ఈ విషాద సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రతి ఇంటికి 25 కిలోల రైస్ వంట సామగ్రి మరియు 8మంది వృద్ధులకు 2000 రూపాయలు చెప్పున అందించిన నరసన్నపేట నియోజకవర్గ జనసేన నాయకులు పి. జయరాం (PJR) గారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అలాగే ప్రతీ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేసారు. వారికి ఏం అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల జనసేన నాయకులు కోటి, రామదాసు, ధనుంజేయ, రాజు, సూర్య, క్రాంతి, తేజ, మరియు సారవకోట, జలుమూరు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై శృంగవరపు కోట తహసీల్దార్ మరియు ఎస్.ఐ కి వినతి



శృంగవరపుకోట ( జనస్వరం ) : శృంగవరపుకోట మండలం తిమిడి గ్రామంలో గత ఎన్నో ఏళ్లుగా దాదాపు 30 కుటుంబాలకు ఊరులోకి వెళ్లిరావటానికి వీలుగా ఉన్న రోడ్డు ని స్థానిక మిల్లు యజమాని ఆక్రమించి రోడ్డు కి అడ్డంగా గోడ నిర్మించారని స్థానిక జనసేన నాయకులు ఆరోపించారు. కావున తహసీల్దార్ వారు వెంటనే స్పందించి మార్గము చూపించాలని కోరారు. అలాగే నిత్యం వాడుకలో ఉన్న బోరింగ్ వెళ్లే మార్గం కూడా సరిగా లేదని వాపోయారు. స్థానిక ప్రజలు జనసేన శృంగవరపుకోట నియోజకవర్గం నాయకులు శ్రీ వబ్బిన సన్యాసినాయుడు గారి ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీ రామారావు గారికి అలాగే ఎస్.కోట ఎస్. ఐ శ్రీ నీలకంఠ గారికి వినతిపత్రం అందించటం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ అధికారులతో పనులు చేయించుకోవడం మన హక్కు అని, అలాగే ప్రజలను రక్షించాల్సిన బాధ్యత పోలీసుల మీద ఉందన్నారు. అధికారులు స్పందించి సమస్యలను చూసి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

జనసేన ప్రెస్ నోట్స్

# తిరుపతి అభ్యర్ధిత్వంపై ఒక అవగాహనకు వచ్చాం - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...



న్యూస్ ( జనస్వరం ) : తిరుపతి పార్లమెంటు స్థానానికి జరిగే ఉపఎన్నికల్లో ఎవరు పోటీ చేయాలనే అంశంలో ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చాం....మరో రెండు మూడు సమావేశాల అనంతరం పూర్తి స్పష్టత వస్తుందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు వెల్లడించారు. గురువారం రాత్రి తిరుపతిలో జరిగిన చిత్తూరు జిల్లా జనసేన నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిక్కెట్టు ఏ పార్టీకి దక్కినా జనసేన-భాజపా కూటమి బలపడాలనేధ్యేయంతో అందరూ పని చేయాలని విన్నవించారు.

చిన్నచిన్న సమస్యలు తలెత్తినా సరిదిద్దుకొని ముందుకెళదామన్నారు. తిరుపతి వచ్చినప్పటి నుంచి కలిసిన వారంతా తిరుపతి మనకు బలమైన స్థానం....మనమే పోటీ చేయాలంటున్నారు. అందుకే ఈ వివరణ ఇస్తున్నాను. ఆలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం విషయంలో వైసీపీలోని కొందరు హిందూ నాయకుల వల్లే ఇంత నష్టం జరిగింది. ఇది తాగుబోతుల పని అని, జంతువులు కూలదోశాయని ఇలా అర్ధం పర్ధం లేని వ్యాఖ్యానాలు చేయడం దారుణం. రాములవారి విగ్రహం తల నరకడాన్ని ముస్లిం లు, క్రైస్తవులు అందరూ ఖండిస్తారు. అంతర్వేదిలో రథం దగ్ధం సంఘటన అనంతరం దీపాలు వెలిగించమని నేను పిలుపిస్తే కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ ఆచరించారు. సెక్యులరిజం అంటే అదే. మసీదులు, చర్చిలపై దాడులను ఖండించి ఆలయాల విధ్వంసాన్ని ప్రశ్నించకపోవడం ఏమి సెక్యులరిజం? ఇది నాయకుల సమస్య. ప్రజల సమస్య కాదు.

కలసి పని చేసే కార్యకర్తలకు ఇబ్బందులు తప్పుతాయి. ప్రకాశం జిల్లాలో శ్రీ బండ్ల వెంగయ్య నాయుడును ఎమ్మెల్యే శ్రీ అన్నా రాంబాబు దుర్భాషలాడటం, వైసీపీ శ్రేణులు మానసికంగా హింసించడం లాంటి సంఘటన అక్కడ మన వాళ్లు 40, 50 మంది ఉండి ఉంటే జరిగేదా? ఆత్మహత్య చేసుకున్న శ్రీ వెంగయ్య కుటుంబానికి అండగా మేము ఉన్నామని చెప్పడానికే రేపు అక్కడకు వెళుతున్నాను. అవతలి వాళ్లు రౌడీలైనా, గూండాలైనా భయపడను. అకారణంగా మనకు ఎవరితో గొడవలొద్దు అని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉపదేశించారు. సమావేశం ప్రారంభం కాగానే శ్రీ వెంగయ్య ఆత్మకు శాంతి చేకూరాలంటూ అందరూ లేచి నిలబడి కాసేపు మౌనం పాటించారు.

ఒట్టి గొడ్డుకు అరుపులెక్కువంటారు. దానిని దృష్టిలో ఉంచుకొని వాటిని మీరు పట్టించుకోవద్దు. ప్రజాసమస్యల పరిష్కార ప్రయత్నాల నుంచి మిమ్మల్ని పక్కదారి పట్టించడానికి అరుస్తూ ఉంటారు. అప్రమత్తంగా ఉండాలి. అన్ని గ్రామాలు తిరగాలి. ప్రజా సమస్యలను అర్థం చేసుకోవాలి. ఉపాధి, నిరుద్యోగం, వ్యవసాయం లాంటి అంశాలపై అధ్యయనం చేయాలి. మథనం జరగాలి. మన ద్వారా ప్రజలకు న్యాయం జరగాలి. పార్టీ బలోపేతానికి అందరూ సహకరించాలి. అధికారం అనే భావజాలం తప్ప చాలా పార్టీలకు వేరే భావజాలం లేదు. కాని మనం అలా కాదు. మనకు సైద్ధాంతిక బలమే పునాది. దానిని ఇష్టపడే ఇంత మంది యువత మన వెంట ఉన్నారు. ఇక మనం పోరాటం చేసుకుంటూ పోతే ఇతర వనరులన్నీ వాటికవే సమకూరుతాయి. పని చేసుకుంటూ పోతే పదవులే మన వెంట వస్తాయి. వాటి కోసం వెంట పడాల్సిన అవసరం లేదు. మనం అధికారంలో ఉన్నా లేకున్నా మన భావజాలం మారదు. జనసేన పార్టీ ఎప్పుడూ ఉద్వేగపూరిత రాజకీయాలు చేయదు. అందుకనే దివీస్ కు వ్యతిరేకంగా చేసినంత ఉద్యమాన్ని రామతీర్థం వ్యవహారంలో చేయలేదు. సున్నితమైన అంశమైనందునే ఇలా చేయాల్సి వచ్చింది. మానవత్వం కోసం రాజకీయ లబ్ధిని వదులుకోవడానికైనా సిద్ధమే.

పార్టీ క్రియాశీల సభ్యత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఇది చాలా కీలకమైనది. క్రియాశీలక సభ్యులే భవిష్యత్తు నేతలు. వారిని సక్రమంగా గుర్తించి అందరినీ సమానంగా చూడాలి. గంగిగోవు పాలు గరిటడైనా చాలు అనేది గుర్తుపెట్టుకోవాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు దిశానిర్దేశం చేశారు.

హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు సిద్ధం కావాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కోరారు. స్థానిక ఎన్నికల సందర్భంగా గతంలో జరిగిన అరాచకాలను ఆయన గుర్తు చేశారు. అప్పట్లో నామినేషన్లు వేయకుండా వైసీపీ శ్రేణులు జరిపిన దౌర్జన్యాలను వివరించారు.వీటన్నంటినీగమనంలోఉంచుకొని కలసికట్టుగా ఎన్నికలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కరోనా సమయంలో జనసేన శ్రేణుల సేవా కార్యక్రమాలను అభినందించారు. కరోనా సమయంలో జనసైనికులు, జనసైనికులు ఎంతగానో సహాయ సహకారాలు అందించారు. జనసేవ కార్యక్రమాలు ద్వారా పార్టీ ప్రజల్లోకి బలంగా వెళ్లింది. నివర్ తుపాను బాధిత రైతులకు అండగా పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపును విజయవంతం చేయాలి. గత సంవత్సరం పార్టీ తరఫున రాష్ట్రవ్యాప్తంగా 84 కార్యక్రమాలు నిర్వహించాం, అధ్యక్షులు వారు ఎంతో సమయం కేటాయించారు. యువత, జనసైనికులతో నాయకులు ప్రేమగా వ్యవహరించాలి. అందరినీ కలుపుకుంటూ టీం స్పిరిట్ తో పనిచేయాలని శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కోరారు.

## కేసీఆర్ గారి స్ఫూర్తితో జగన్ రెడ్డి గారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేయాలి...

తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పెద్దలు, గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారు నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. తెలంగాణ ముఖ్యమంత్రి చూపించిన స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారు ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుకుంటున్నాను. ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయడం వల్ల విద్యా, ఉపాధి అవకాశాలు మరింత మెరుగై ఆ వర్గాల్లో ఉపశమనం లభిస్తుంది. కాపు రిజర్వేషన్ కు మీరు ఎలాగూ వ్యతిరేకం కాబట్టి ఈ విధంగానైనా ఈడబ్ల్యూఎస్ అమలు చేస్తే అగ్రవర్ణ పేదలకు కాస్త ఊరట లభిస్తుంది అని పవన్ కళ్యాణ్ గారు అన్నారు.

## రానున్న సమావేశాల్లో జనసేన అసెంబ్లీ ముట్టడి...



న్యూస్ ( జనస్వరం ) : నివర్ తుపాను బాధిత రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రానున్న సమావేశాల్లో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంది. రైతాంగానికి మద్దతుగా 175 నియోజకవర్గాలకు చెందిన జనసేన శ్రేణులతో ఈ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు వెల్లడించింది.

గురువారం తిరుపతిలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి అధ్యక్షతన, పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారి నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరిగింది. సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశం అనంతరం పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ కందుల దుర్గేష్, శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, శ్రీమతి పాలవలస యశస్విలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గేష్ మాట్లాడుతూ.. "రాష్ట్రంలో కక్ష సాధింపు ప్రభుత్వం కొనసాగుతోంది. ప్రజా సమస్యల మీద ఏ రాజకీయ పార్టీ మాట్లాడినా పోలీస్ యాక్షన్ కి దిగే పరిస్థితి. రాష్ట్రంలో 144 సెక్షన్, సెక్షన్ 30 అమలులో లేని రోజు లేదు. ఇలాంటి పరిస్థితుల్లో శాంతి భద్రతలు ఏ విధంగా నెలకొల్పుతారు. రైతుల అభివృద్ధి పట్ల కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. నివర్ తుపాను, ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతాంగానికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు తక్షణ సాయం కింద రూ. 10 వేలు, పరిహారంగా ఎకరాకి రూ. 35 వేలు డిమాండ్ చేస్తూ జనసేన పార్టీ తరఫున దీక్షలు చేపట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించడం జరిగింది. వివిధ రూపాల్లో నిరసనలు తెలిపినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అసెంబ్లీ ముట్టడి చేపట్టాలని నిర్ణయం తీసుకున్నాం.

క్రియాశీలక సభ్యత్వాల విషయానికి వస్తే మొదట 5 నియోజకవర్గాలతో ప్రారంభించి ప్రస్తుతం మూడో విడత 64 నియోజకవర్గాల్లో కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. భారీ ఎత్తున క్రియాశీలక సభ్యత్వాలు నమోదవుతున్నాయి. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన పారిశుధ్య కార్మికులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, పాత్రికేయులు, జనసైనికులు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ తీర్మానం చేసింది. గిద్దలూరులో వైసీపీ ప్రభుత్వ దాష్టికానికి బలైన జనసైనికుడు శ్రీ వెంగయ్య నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సమావేశం రెండు నిమిషాల పాటు మౌనం పాటించింది. గ్రామం సమస్య మీద మాట్లాడితే దూషణ చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ అన్నా రాంబాబు గారి విధానాన్ని ఖండిస్తూ, జనసైనికుడు శ్రీ వెంగాయ్య నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలన్న లక్ష్యంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు 23వ తేదీన శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒంగోలులో పర్యటించనున్నారు" అని అన్నారు. శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. "తిరుపతి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో కలసి పోటీ చేయాలని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంది. ఎవరు పోటీ చేయాలి అనే అంశంపై ఇరు పార్టీలు మరోసారి చర్చించి నిర్ణయం తీసుకుంటాం. ఖచ్చితంగా నెగ్గే అభ్యర్థినే నిలబెడతాం. ఇప్పటికే జనసేన పార్టీ పార్లమెంట్ అధ్యయన కమిటీ అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి కార్యకర్తల అభిప్రాయం సేకరిస్తుంది. కమిటీ నివేదిక ఆధారంగా ఓ నిర్ణయం తీసుకుంటాం" అని తెలిపారు.

## జనసైనిక్ పంచ్

జనసైనికుడు

» ఎన్నికలు ఆపేదానికి ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు సుప్రీం కోర్టుకి వెళ్తారంటా. హైకోర్టు తీర్పుని ధిక్కరిస్తామంటున్నారు. గెలిస్తే వారంలోగా సీపీయస్ రద్దు చేస్తామని చేయలేదు దానికోసం పోరాడండి. కరోనా సమయంలో వైన్ షాప్ దగ్గర కాపలా పెట్టినపుడు ఈ గొంతుకలు ఎక్కడికి పోయాయో...!!!

» నెలకి ఒకసారి రేషన్ షాపుకి వెళ్లి బియ్యం తీసుకోలేని దరిద్రపు స్థితిలో ఆంధ్ర ప్రజలు లేరు. సంచుల కోసం 750 కోట్లు పెట్టినోళ్ళు, ఈ వెహికల్స్ కోసం ఎన్ని వేల కోట్లు ఖర్చు పెట్టాడో అన్నీయ్య.. ఆ డబ్బులేదో పరిశ్రమల అభివృద్ధి పరిచి ఉద్యోగాలు ఇవ్వొచ్చు కదా. దోచుకోవాలి అంటే ఇలాంటి పథకాలే...

గమనిక : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారి పర్యటన పూర్తి వివరాల కోసం వెబ్సైట్ లో చూడగలరు .

## కువైట్ లో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న పాలకొల్లుకి చెందిన అంబటి వీర్రాజుకు రూ.50,000 ఆర్థిక సహాయం



కువైట్ ( జనస్వరం ) : కువైట్ లో పాలకొల్లుకి చెందిన అంబటి వీర్రాజు గారు గత నాలుగు నెలల నుండి తన రెండు కిడ్నీలు చెడిపోయి అనారోగ్యపాలయ్యారు. రోజు మర్చి రోజు డయాలసిస్ చేసుకుంటే గాని బ్రతకలేని పరిస్థితి ప్రతి రెండు రోజులకొకసారి డయాలసిస్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేదంటే చనిపోయే ప్రమాద స్థితిలో ఉన్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న జనసేన NRI సేవా సమితి (కువైట్) సభ్యులు మరియు జనసైనికులు తనకి అండగా నిలబడి 50,000 రూపాయలు ఆర్థికసహాయం చేశారు. అలాగే తనని ఇండియాకి పంపే ప్రయత్నాలు చేస్తున్నారు. కువైట్ జనసేన నాయకులు నాయకులు మాట్లాడుతూ వృత్తి రీత్యా ఇతర దేశాలలో ఉంటూ కువైట్ జనసైనికులు పార్టీ కోసం ఎంతో సేవ చేస్తున్నారని అన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమాన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. కరోనా కష్టకాలంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి సేవలు, ఈ సహాయాన్ని అన్నారు. దగ్గరుండి అందించిన జనసేన నాయకులు రామచంద్ర నాయక్, అంజన్ కుమార్, కంచన శ్రీకాంత్, మాదాసు నరసింహులు, జగిలి ఓబులేసు, రెడ్డి చెర్ల ఆంజనేయులు, చీర్ల మల్లికార్జున్, అల్లం ప్రేమ్ రాయల్, కొమ్మినేని బాలాజీ రాయల్, బుర్రా శంకర్, ఆకుల సుమన్, గుంటూరు శంకర్, పగడాల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి ఇల్లు దగ్ధం, నిత్యావసర సరుకులు ఆర్థిక సహాయం అందించిన జనసేన నాయకులు పి. జయరాం



నర్సీపట్నం ( జనస్వరం ) : శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేట బొడ్డపాడు గ్రామం రోడ్డు పైన ఉన్న వరుస 8 ఇల్లు రాత్రి సుమారుగా11:30 గంటల సమయంలో షార్ట్ సర్క్యుట్ జరిగి మొత్తం కాలిపోవడం జరిగింది. ఈ విషాద సంఘటన స్థలాన్ని పరిశీలించి ప్రతి ఇంటికి 25 కిలోల రైస్ వంట సామగ్రి మరియు 8మంది వృద్ధులకు 2000 రూపాయలు చెప్పున అందించిన నరసన్నపేట నియోజకవర్గ జనసేన నాయకులు పి. జయరాం (PJR) గారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ అలాగే ప్రతీ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేసారు. వారికి ఏం అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో ఎవరికి కష్టం వచ్చినా ఆదుకోవడానికి ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల జనసేన నాయకులు కోటి, రామదాసు, ధనుంజేయ, రాజు, సూర్య , క్రాంతి, తేజ, మరియు సారవకోట, జలుమురు మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషకుమారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు



పిఠాపురం ( జనస్వరం ) : పిఠాపురం పార్టీ ఆఫీస్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేనపార్టీలో చేరిన పిఠాపురం మండలం మల్లం గ్రామం అంబేద్కర్ నగర్ నాయకులు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్థాపించిన జనసేనపార్టీతోనే బడుగు బలహీనవర్గాల అభివృద్ధి సాధ్యమని నమ్మి పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మాకినీడి శేషకుమారి గారి సమర్థవంతమైన నాయకత్వానికి ఆకర్షితులై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీడిన పాట్టి రాంబాబు, బండా జయ బాబు, రండా వీరబబాబు, కట్టగపూడి అశోక్, కలిసి జనసేన పార్టీలో చేరారు. వీరికి పిఠాపురం జనసేన ఇంచార్జ్ మాకినీడి శేషకుమారి గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 40 మంది అంబేద్కర్ నగర్ నాయకులు పార్టీ లో చేరారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మల్లం ఎంపిటిసి అభ్యర్థి1 రాసంశెట్టి కన్యక రావు, యండ్రపు శ్రీనివాస్, మర్రి దొరబాబు కోలా ప్రసాద్ y. చక్రధర్ మల్లం జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## లంకమ్మ మాన్యంలో రోడ్డులు గురించి పట్టించుకోరా? నిరుపేదలు బ్రతుకులు ఇంతేనా? : జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాల రావు



అవనిగడ్డ ( జనస్వరం ) : కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనీలలో రోడ్లు పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. కాలనీలు ఏర్పాటు అయ్యి ఏళ్ళు గడుస్తున్న నిరుపేదలు నివాసం ఉండే కాలనీలలో రోడ్లు వెయ్యకుండా ప్రభుత్వాలు, అధికారులు మారిపోతున్నారు. క్రొత్త ప్రభుత్వాలు, అధికారులు వస్తున్నారుగానీ కాలనీలలో కనీస మౌలిక సదుపాయాలు అయిన డ్రైనేజీలు గానీ, సరి అయిన రోడ్లు గానీ లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని జనసేన నాయకులురాయపూడి వేణుగోపాల రావు అన్నారు. ముఖ్యంగా సింహాద్రి కాలనీ, మండలిపురం, BC కాలనీ, సూగాలి కాలనీ, లంకమ్మ మాన్యం, రాజశేఖర్ పురం, వివర్స్ కాలనీలు ఏర్పాటు అయ్యి చాలా ఏళ్ళు అయ్యింది. ఈ నాటిటికి ఈ కాలనీలలో డ్రైనేజీలు లేవు. జనసేన పార్టీ తరుపున ఈ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించండి అనీ 6 ఏళ్ళ నుండి పోరాటాలు చేస్తున్నాము. గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడ పట్టించుకోవటం లేదని అన్నారు. ఇలాగే ఉంటే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో స్థానికులు లంక వెంకటరావమ్మ (నల్లమ్మ ), ముడపాక వల్లి లక్ష్మి, ఆ. లక్ష్మీపార్వతి,ఆ. విజయలక్ష్మి, తోట విజయలక్ష్మి, G. శ్రీను, మత్తి సుబ్రహ్మణ్యం, పప్పుశెట్టి శ్రీనివాస్, నాగరాజు, చందు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తలకు అండగా ఉంటాం : మంత్రాలయం ఇంచార్జ్ లక్ష్మన్న



మంత్రాలయం ( జనస్వరం ) : మంత్రాలయం నియోజకవర్గంలో జనసేన కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నియోజకవర్గ ఇంచార్జ్ లక్ష్మన్న తెలిపారు.. ఆదివారం కౌతాళం మండల పరిధిలోని గోతులదొడ్డి, హల్వి గ్రామాలలో జనసేన కార్యకర్తల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు... ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేన ఎల్లవేళలా పోరాటాలు చేస్తుందన్నారు.. రాబోయే ఎన్నికలలో బిజెపి, జనసేన కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమన్నారు.. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు త్వరలోనే గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేస్తామన్నారు... జనసేన సైనికులు ధైర్యంగా ఉండి సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు... ప్రజలకు జనసేన పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని, కార్యకర్తలకు తాను ఎల్లవేశల అండగా ఉంటానని తెలిపారు., రాబోయే ఎన్నికల్లో విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.


జనస్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl